Regd. No: B/NL 18

ఏడు ప్రతి 50 పైసలు

శుక్రవారం 17-12-76

Phone: offi: 990, Res: 606
అందమునకు, మన్నికకు
క్రొత్తడిజైనులు కోరుకొనువారికి
క్రిస్టమస్, నూతన సం॥ శుభాకాంక్షలతో
మఫత్‌లాల్ గ్రూప్
మిల్స్ షో రూమ్
ట్రంకురోడ్డు - నెల్లూరునకు
విచ్చేయండి.
అనుమతిపొందిన
తొండెపు బ్రదర్సు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 51

నెల్లూరు రంగమహల్‌లో
9-12-76 నుండి
రామారావు, కృష్ణంరాజు,
రామకృష్ణ నటించిన
"మంచికి మరోపేరు"
ఈస్ట్మన్ కలర్.
శేష్‌మహల్‌లో
దేవుడే గెలిచాడు (కలర్)
కృష్ణ, జగ్గయ్య, విజయనిర్మల.

## మూడేళ్లు ఉజ్జ్వలంగా సాగిన వెంగళరావు ముఖ్యమంత్రిత్వం

శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రిత్వానికి మూడేళ్లు నిండాయి. ఆయన నాయకత్వం, ముఖ్యమంత్రిత్వం మామూలుగా సాగడం కాదు, గొడవలు లేకుండా సాగడంకూడా కాదు; మహోజ్జ్వలంగా సాగడంవిశేషం.

ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తి నాయకత్వం, ఆయన ముఖ్యమంత్రి పదవిలో వున్నంతకాలం, నిరంకుశంగానే సాగిపోతుంది. అడుగులకు మడుగులొత్తడం, అతివినయం నటించడం, భయభక్తులు పాటించడం, దిగ్రుమాలు చేయడం, బిరుదావళికి ఎత్తడం – ఈ మర్యాదలన్నీ ముఖ్యమంత్రిగావున్న వ్యక్తిపట్ల సర్వసాధారణం. గ్రూపులు కట్టడం, గోతులు త్రవ్వడం, గొడవలు చేయడంకూడా సామాన్య విషయాలే. అధికారానికివున్న ఆరాధన, అసూయలు అటువంటివి ముఖ్యమంత్రిగా



వెంగళరావుగారికి సంబంధించికూడా సహజంగా యివన్నీ వుంటాయి. కాని వాటన్నిటిని అధిగమించవేసేంతగా, అప్రధానం చేసేంతగా ఆయన వ్యక్తిత్వం ఎదిగింది. ఆయన వరిపాలన ప్రాధాన్యం వహించింది హైదరాబాదులో, ఢిల్లీలో ఆయన మాటకు, ఆయన గీతకు ఎదురులేకుండా పోయింది. ఎమర్జెన్సీ ప్రభావం కావచ్చునేమోగాని, యితర ఏ ముఖ్యమంత్రి అనుభవించని అపూర్వమైన పలుకుబడి ఇది!

పాలకుడుగా వెంగళరావు ఏ శాఖను చేపట్టినా తన ముద్రను చెరగకుండా వేసుకోగలిగిన సమర్థుడు హోం మంత్రిగా నక్సలైట్ల నామరూపాలు లేకుండా చేశాడు. పరిశ్రమల మంత్రిగా, వున్నది కొద్దిరోజులే అయినా, స్వతంత్రం తక్కువైనా, పారిశ్రామిక రంగానికి మంచి పునాదివేశాడు. నెల్లూరు డ్రైసెల్ ఫ్యాక్టరీ వెంగళరావుగారి

—కొరవ 6 వ పేజీలో

## సంజయ్‌గాంధీ జిల్లాకు వస్తున్నాడు!

నవంబరు 28 తేది మధ్యాహ్నం సూళ్ళూరుపేట–నెల్లూరు మధ్య ప్రదేశపు వరదల పరిస్థితిని ఆకాశంనుండి తొంగి చూచి పోయిన యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ సంజయగాంధీ 25 తేది ఉదయం 9 గంటలకు సూళ్ళూరుపేటలో అడుగు పెడుతున్నారు. ఆయన తిరుపతి నుండి హెలికాప్టర్‌లో వస్తున్నారు.



అధికారికంగా కార్యక్రమం యింకా ప్రకటించబడ లేదు. ఇప్పటివరకు తెలుస్తున్న దానిగబట్టి సూళ్ళూరుపేటలో దిగి వరదల నష్టానికి గురైన చుట్టుప్రక్క ప్రదేశాలు–అందరూ చూచిపోయినవి – చూడవచ్చు. మొదట సూళ్ళూరుపేట తర్వాత విద్యానగర్ చేరి ఆ ప్రదేశాలుకూడా చూస్తారనుకున్నారు కాని యిప్పుడు విద్యానగర్ కార్యక్రమం లేనట్లు తెలుస్తున్నది. ముఖ్యమంత్రి పర్యటనలో వున్నారట; వారు రాజధానికి చేరిన తర్వాతకాని తుది కార్యక్రమం రూపొంది ప్రకటింపబడదు

—కొరవ 6 వ పేజీలో

నూత్న సంవత్సర సందర్భంగా నవ్యతకు, నాణ్యతకు మారుపేరుగా విలసిల్లుచున్న

పూర్ణా డిపార్టుమెంటల్ స్టోర్సు

క్రిస్టమస్, సంక్రాంతి పండుగల సందర్భముగా

అధునాతనమైన డిజైన్లలో మగువలకు ముచ్చటైన చీరలు కోట, ఆపడియా, రాజస్థాన్ ప్రింటుచీరలు, అమెరికన్ జార్జెట్, షిఫాన్ చీరలు, యువకులను ఉత్తేజపరచు డిజైన్లలో షర్టింగులు, సూటింగులు మరియు పిల్లలకు రెడీమేడ్ దుస్తులు, మాక్సీ సెట్స్, బెల్‌బాటమ్స్, లేడీస్ ఫ్యాన్సీ ఆర్నమెంట్సు అనేక రకములు వచ్చియున్నవి.

విచ్చేయండి! కొనుగోలుచేయండి!!

పూర్ణా డిపార్టుమెంటల్ స్టోర్సు

సుబేదారుపేట (మిద్దెపైన) నెల్లూరు.



సూళ్ళూరుపేటవద్ద కాదలూరు చెరువును చూస్తున్న కేంద్ర అధికారబృందం. కుడివైపు చివర - బృందనాయకుడు డాక్టర్ సతీష్‌చంద్ర, కలెక్టర్ సి. అర్జునరావు, సభ్యులు–బి. డి. శర్మ, డాక్టర్ వత్సల్, గణేశన్ గోపాలస్వామి, ఆర్. కె. శర్మ, రెవెన్యూబోర్డు సభ్యుడు కె. సుబ్రహ్మణ్యం; నడుమ మీద చేయుంచుకున్న వ్యక్తి డి. ఆర్. ఓ. జయేంద్రసింగ్

# కేంద్రబృందం వచ్చింది- ఆదరాబాదరా చూచింది- హడావుడిగా వెళ్లింది!

తుఫాను శవపరీక్షకు ఢిల్లీ నుంచి పని గట్టుకొని వచ్చిన కేంద్ర అధికార బృందం వారి రాకపోకలు తుఫానుమాదిరే హడావుడిగా వుండినాయి. పన్నెండు గంటలలో రెండుజిల్లాల తుఫాను బీభత్సాలనుచూచి వెళ్ళారు వారు! 11వ తేది ఉదయం 10గంటలకు మద్రాసునుంచి సూళ్ళూరుపేటకు చేరుకొన్న అగ్గురు సభ్యుల అధికార బృందం రాత్రి 10 గంటలలోగా నెల్లూరు, చిత్తూరు జిల్లాలను పర్యటించి వచ్చి వెళ్ళింది. అందులో సూళ్ళూరుపేటలో రెండుగంటలు గడిపారు. 12 గంటలకు కాళహస్తి వెళ్ళి, 4 గంటలకు నాయుడుపేట చేరి, క్షణమైనా ఆగకుండా, నేరుగా వాకాడు కాజ్‌వే వద్దకువెళ్ళి, అక్కడొక అరగంటసేపుండి, బయల్దేరారు. అప్పటికే పొద్దు గుంకింది. ఇక చూచేదేముంది? 7 గంటలకు నెల్లూరుచేరి, అతిథిగృహంలో సేదదీరి, 8 గంటలకు వినతులు విన్నపాలు చెవినివేసుకొని, 10 గంటలకు 'విజయవాడ వలో' అంటూ రైలెక్కారు.

ఈ సుడిగాలి పర్యటనలో వారు ఏమి చూడగల్గారో, ఏమి అర్థం చేసుకోగల్గారో, ఎంతవరకు ఆకళింపు చేసుకున్నారోగానీ, ఆ బృందంలో వచ్చిన వారందరూ ఉన్నతాధికారులు, అనుభవజ్ఞులాగనుక ఒక్కమెతుకు పట్టిచూచినా చాలు అన్నని మనం సరిపెట్టుకొని తృప్తి పడటం మనకే మంచిది.

వచ్చినవారు, వారి అధికార హోదాలు ఇవి- ప్లానింగ్ కమీషన్ సలహాదారు డాక్టర్ సతీష్‌చంద్ర నాయుడు; సభ్యులు - ఆర్థికశాఖకు చెందిన శ్రీఎ. బి. గణేశన్, గృహవసతిశాఖ- శ్రీ గోపాలస్వామి, వ్యవసాయశాఖ- శ్రీ ఆర్. కె. శర్మ, వాటర్ బోర్డు డైరెక్టర్ శ్రీ బి. డి. శర్మ, ఐ. డి. ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు శ్రీ వత్సల్, వీరితోపాటు మన రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ కె. సుబ్రహ్మణ్యంకూడావచ్చారు.

## నెల్లూరులో నివేదికలు- నివేదనలు

ఈ బృందం సూళ్ళూరుపేట చేర్తానే కాసేపు మన కలెక్టరు శ్రీ సి. అర్జునరావు, చిత్తూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎస్. రాజాజీ తదితరులతో చర్చించారు, తర్వాత తుఫాను బీభత్సాలకు సంబంధించిన మ్యాపులు, ఫోటోలు తిలకించారు. శ్రీ అనం సంజీవరెడ్డి, జనార్దనరెడ్డి తమ సుదీర్ఘ విపుల నివేదికను కేంద్రబృందానికిచ్చారు. ఎం. పి. శ్రీ డి. కామాక్షయ్య, ఎమ్మెల్యే శ్రీ కె. శ్రీహరినాయుడుకూడా వారికి ఇచ్చారు. సూళ్ళూరుపేట ఎమ్మెల్యే శ్రీ పిట్ల వెంకటసుబ్బయ్య, మాజీ సమితిరాజ శ్రీ ఐద్దెపూడి పేరారెడ్డిమాత్రం గైరుహాజరు!

తర్వాత పర్యటన ప్రారంభమైంది. సూళ్ళూరుపేట పరదప్రాంత పర్యటన షరా మామూలుగా తయారైంది. గవర్నరు కానియ్యండి, ముఖ్యమంత్రి కానివ్వండి, కేంద్రమంత్రులు రానివ్వండి, రాష్ట్ర మంత్రులు రానివ్వండి- వారికి చూపించే ప్రదేశాలు ఆ కాదలూరు, ఆ వెలగల వాగు, ఆ కోటపోలూరే! వాటికంటే ఎక్కువగా దెబ్బతిన్న ప్రాంతాలు, నష్టపోయిన చెరువులు వున్నా ఎందువల్లనో వాటిని చూపడంలేదు. కారణం–వాటికి దారిబాగు లేదంటారు. కానీ అసలు కారణం వేరేఉంది. కాదలూరు సమితి మాజీ అధ్యక్షుని గ్రామమైతే కోటపోలూరుసరే, సమితి మాజీ రాజ స్వగ్రామం. అదీ లోగుట్టు!

కాదలూరు గ్రామం, చెరువు చూచారు; వెలగలవాగు, గొల్లలముడుపు ఇసుకమేటల దారుణదృశ్యాన్ని తిలకించారు; కోటపోలూరులో ఇసుకభూములుగా మారిన మాగాణం సందర్శించారు. వెలగలవాగు ప్రాంతంలో సాధారణంగా స్వర్ణముఖి పొంగినప్పుడంతా ఐదు అడుగుల ఎత్తున నీరు ప్రవహిస్తుందని; మొన్నటి వెల్లువలో తొమ్మిది అడుగులు వచ్చాయని రైతులు చెప్పుకున్నారు. స్వర్ణముఖికి పొర్లుకట్టలు యింతకుమునుపే వేయించివుంటే వచ్చునే–అన్నాడొక కేంద్ర అధికారి.

తర్వాత సాయంత్రం 5-30 కు వాకాడు కాజ్‌వేవద్దకు వచ్చారు. జనార్దనరెడ్డి స్వర్ణముఖి బీభత్సం, ఆ ప్రాంతమంతా జలమయమైపోయి ప్రళయభీకరంగా తయారు కావడం వివరించారు.

ఇంకా వివేవో ఉన్నా, వీరన్నకనుపూరు చెర్వు సాగైరాలు చూస్తారని కార్యక్రమంలో

—కొర 9 వ పేజీలో



డి. ఆర్. లాకాలేజి లాసొసైటీ ప్రారంభోత్సవానికి పోతున్న–సొసైటీ అధ్యక్షుడు సి. పెందలురెడ్డి, ప్రొఫెసర్ వి. బాలసుబ్రహ్మణ్యం, నటరాజారావు (ఒకవిద్యార్థి), జిల్లాజడ్జి బి. ఎల్. ఎన్. రెడ్డి, జీఫగెస్టు టి. సి. వి. సుబ్బారావు.

# ఉన్నాలరాయు—

## ఏనాడైనా కాంగ్రెస్ కాంగ్రెసే- కమ్యూనిస్టు కమ్యూనిస్టే!

"కాంగ్రెసుకు, లేదా కాంగ్రెస్ ప్రభుత్వానికి కమ్యూనిస్టు పార్టీ యిచ్చేతోడ్పాటు వారు కోరితే యిచ్చేదికాదు. స్వచ్ఛందంగా మేము యిస్తున్నదీకాదు. జాతీయ అంతర్జాతీయ పరిస్థితులనుంచే మావిధానం పుట్టిన్నమైనది"–అన్నారు అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు. సామ్రాజ్యవాద వ్యతిరేక విధానం, సోషలిస్టు దేశాలతో స్నేహసంబంధాలు, స్వాతంత్ర్య పరిరక్షణ, లౌకికతత్వ్యం, ప్రజాస్వామ్యం, స్వావలంబన, స్వతంత్ర ఆర్థిక విధానం, అధికస్థానంలోవుండే ప్రభుత్వరంగం- ఈ లక్ష్యాలకోసం కాంగ్రెస్ ఎంతవరకు నిలబడుతుందో అంతవరకు కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసును బలపరుస్తుంది–అనికూడా శ్రీ రాజేశ్వరరావు వివరించారు.

### యథార్థవాది

కాంగ్రెస్ – కమ్యూనిస్టు పార్టీల మధ్య యుటివలి; యుటివలి అంటే కాంగ్రెస్ టీలక నుంచి; స్నేహసౌహార్ద సంబంధాలు ఇప్పుడిప్పుడే విఘాతం కలగడం ప్రారంభమైంది. కొత్తబాట పట్టిన కమ్యూనిస్టులు పాతదారికి మరలవలసి వస్తుందో ఏమో యిప్పుడప్పుడే చెప్పలేము.

—కొరవ 9 వ పేజీలో


అత్యధికమైన పంట అధిక లాభాలు



షాన్ ఎగ్రోమిన్ ఫోలియర్ పైరు మొక్కల పోషకాహారం

మీ పంట దిగుబడులను 20%గానీ అంతకుమించిగానీ పెంపొందించుకోండి.






షాన్ ఎగ్రోమిన్

—డిస్ట్రిబ్యూటర్సు—

మహాలక్ష్మి అగ్రో సెంట్ ఏజన్సీస్, గుంటూరు–1, సి. హెచ్. యజ్ఞయ్య అండ్ సన్సు, సికిందరాబాదు, నిజామాబాద్ అగ్రికల్చర్ ఏజన్సీస్ నిజామాబాద్, ఎదిరే ఆదిశేషయ్య కర్నూలు, టి. కొండారెడ్డి అండ్ కో., మహబూబ్‌నగర్, విజయా ఏజెన్సీస్, వరంగల్, కనకపూర్ణ ఏజన్సీస్, ఖమ్మం. డీలర్లు కావలెను డీలర్‌షిప్ యిస్తాము.

# సభలు

(5వ పేజీ తరువాయి)

గ్రంథ చింతామణి'ని గూర్చి దాని సంపాదకులు పూ.డ్ల రామకృష్ణయ్యగారిని గురించి ఆనాటి సారస్వతాంగణంలో ఆ గ్రం. చింతామణి వైశిష్ట్యం, అప్పటి సాహిత్య వివాదాల్లో దానిపాత్ర, నిశితవిమర్శ అముద్రిత గ్రంథాలను వెలుగులోకి తేవడంలో అది అక్షరలోకానికి చేసినసేవ వగైరాలను గూర్చి కూలంకషంగా ముచ్చటించారు.

గోపాలరెడ్డిగారు పురుషోత్తంను నూతనవస్త్రాలతో సన్మానించినతర్వాత 'విపాస' కన్వీనరు డాక్టరు సి. వి. రామచంద్రరావు వందనాలతో సభ ముగిసింది.

## రామాయణప్రశస్తి-మకోరెకు సన్మానం

'రమణీయ రామాయణ'కర్త శ్రీ దుగ్గిశెట్టి వెంకటరమణయ్య వర్ధమాన సమాజాధ్వర్యాన విశేషాఖరిపే 'రామాయణ ప్రశస్తి' 6 తేదీ టౌన్ హాలు రీడింగు రూములో వేదసంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. ఎస్ రామానుజాచార్యులు అధ్యక్షతన జరిగింది. శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి తిక్కన నిర్వచనోత్తర రామాయణంమీద, తిక్కన పలుకుబళ్ళను గూర్చి ప్రసంగించి రమణయ్యగారి రెండుసూటనవహోర్ల సన్మానం స్వీకరించారు.

స్టేట్‌బ్యాంకు సిబ్బంది తుఫాను బాధితులిచ్చిన గుడ్డలను శ్రీ సామంతు సుబ్బారెడ్డి ద్వారా ప్రభుత్వానికి అందజేశారు. ఓపన్ శ్రీ బాలస్వామి జనతా డిపాజిట్లు పథకాన్ని ప్రారంభించారు. మునిసిపల్ కమీషనర్ శ్రీ ఏ. నాగేశ్వరరావు ద్వారా వరదబాధితులకు, శ్రీ దొడ్ల శేషారెడ్డిద్వారా చిన్నతరహా పరిశ్రమలకు రుణసహాయం అందజేశారు. మొత్తానికి తలా ఒకపని కల్పించారు స్టేట్‌బ్యాంకువారు.

దాకగాను యింట్లో స్టేట్ బ్యాంకు హెచ్చుతక్కువ నలభై ఏళ్ళ కాపురం వుండింది. గోపాలరెడ్డిగారన్నట్లు అది ఏ రైల్వేస్టేషను మాదిర్నో, సత్రంమోస్తర్నో వుండేదేకానీ బ్యాంకు అనిపించేదికాదు. ఈ భవనం విశాలంగానేకాదు, హుందాగనూ వుంది; అందుబాటులోనూ వుంది.

## ఎల్.ఐ.సి. సమావేశం

నెల్లూరు, కావలి, చిత్తూరు, తిరుపతి, మదనపల్లి ఎల్. ఐ. సి. ఏజెంట్ల సమావేశం 4తేది నెల్లూరులో జరిగింది. మొత్తం 22మంది ఏజంట్లు హాజరయ్యారు.

డిప్యూటీ జోనల్ మేనేజరు శ్రీ ఎన్. టి. వి. దాస్ సదస్సును ప్రారంభించారు. నెల్లూరు బ్రాంచి మేనేజరు శ్రీ కె. శివరామన్ స్వాగతించారు. ఇన్సూరెన్సును గ్రామాలలో విరివిగా జనపాలని, ప్రచారం



తిక్కవరపు రామరెడ్డి సంస్మరణ సభలో 'కొందరు నెల్లూరి గొప్పవారు' ని గూర్చి ప్రసంగించిన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారినుండి సన్మానం పొందుతున్న 'జమీన్ రైతు' సహాయ సంపాదకుడు పి. గోపాలకృష్ణ చిత్రంలో ఎడమవైపు చివర శాలిపుల్లెంతో గోసుకొండ వెంకటసుబ్బయ్య కుడివైపు మరో సన్మానగ్రహీత వడ్లవాడ జయరామశాస్త్రి.

## కొత్త యింట్లో స్టేట్ బ్యాంక్

ఇరుగ్గా, విసుగ్గావుండిన దాకగాను ఆఫీసునుండి స్టేట్‌బ్యాంకు త.వ. ఆఫీసు ఎదురుగా కొత్తగా నిర్మింపబడిన ఆల్తూరు రామరెడ్డి భవనానికి తరలించబడింది. దానికి 13 తేది డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రవేశోత్సవం జరిపారు; శ్రీ ఆర్. ఎల్. రెడ్డి అధ్యక్షించారు. బ్రాంచి మేనేజరు శ్రీ జి. ఎస్. ఆర్. ఆంజనేయులు స్వాగతించారు.

స్టేట్‌బ్యాంకు జిల్లాలోని అర్థికాభివృద్ధికి దర్పణంగా వుండాలన్నారు గోపాలరెడ్డిగారు. ఆల్తూరు రామరెడ్డి సేవాశీలం, దానగుణం, విశాలహృదయంగూర్చి ఆర్.ఎల్. రెడ్డిగారు ప్రసంగించి, ఆయన కట్టించిన భవనంలో స్టేట్‌బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. అఖిల భారత స్టేట్ బ్యాంకు ఆఫీసర్ల సంఘాధ్యక్షుడు శ్రీ పి. కోటయ్య స్టేట్‌బ్యాంకు ప్రజాబ్యాంకుగా రూపొందాలని, నిరుపేదలకు అప్పులివ్వడంలో ఇంకా ఎంతో ముందడుగు వేయాల్సి వుందని అన్నారు.

బాగా యివ్వాలని, బాగా పనిచేసినవారికి గుర్తింపు వుండాలని వారి కోరికలు.

## టి.బి. డాక్టర్ల సమావేశం

క్షయ, గుండెజబ్బుల డాక్టర్ల ఆరవ రాష్ట్ర సమావేశం 11 తేది టి. వ. హాల్లో జరిగింది. ఆరోగ్యమంత్రి శ్రీ రాజమల్లు వస్తాడన్నారు కానీ ఎందువల్లనో ఎగనామంపెట్టాడు మన మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి సమావేశాలను ప్రారంభించారు. ఈ సమావేశాల్లో దాదాపు 170 మంది డాక్టర్లు పాల్గొన్నారు. అందులో 35 మంది ఇతర జిల్లాల వ్యక్తులు.

జిల్లా కేంద్రంలో టి బి హాస్పిటలంటూ ఏర్పడింది తొలిసారిగా నెల్లూరులోనే. 1948 లో మన క్షయాస్పత్రి ప్రారంభించబడి. దానికి స్వర్గీయ తిక్కవరపు రామరెడ్డిగారి హెరాళవిరాళం ఆస్థిభారమైంది. ఈ సమావేశ సందర్భంలో రామరెడ్డిగారి చిత్రపటాన్ని మంత్రి వెంకటరెడ్డిగారు ఆవిష్కరించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్.ఎల్. రెడ్డి స్వాగతిస్తూ రామరెడ్డిగారు వైద్య, విద్యాసంస్థలకు చేసిన అర్థికసహాయాన్ని, ఆయన దాతృత్వాన్ని ప్రశంసించారు. టి బి హాస్పిటల్ సూపరింటెండెంటు డాక్టర్ వి. గోవిందస్వామి ప్రముఖుల సందేశాలు చదివారు.

అడిషనల్ డి. ఎం. ఎస్. డాక్టర్ శ్రీమతి డి చిట్టెమ్మ క్షయనివారణ కార్యక్రమాన్ని మరింత పటిష్ఠం చేయడానికి ప్రభుత్వం ఎక్కువగా నిధులు మంజూరు చేయాలని; టి. బి. వ్యాధి పోరాటంలో డాక్టర్లు యింకా కార్యదక్షత్వం చెందాలని అన్నారు.

రాష్ట్ర క్షయ సంఘాధ్యక్షుడు డాక్టర్ డి ఉమాపతిరావు టి. సి టి.బి బాగా వ్యాప్తిలోకి తేవాలన్నారు.

ముఖ్య అతిథి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు-క్షయ జబ్బు నయమైన తర్వాత ఆ రోగులకు పునరావాసం కల్పించడం చాలా అవసరమన్నారు. వైద్యశాస్త్రం బాగా అభివృద్ధి కావడంవల్ల, టి.బి అంటే యిప్పుడు భయపడాల్సిన అవసరం పోయిందని; జనా దేశంలో క్షయాస్పత్రులను పెంచడం, వాటికి ప్రభుత్వం ఎక్కువగా నిధులు సమకూర్చడం మంచిదని ఆయన అన్నారు.

డాక్టర్ ఎం. వి. కృష్ణారెడ్డి వందనాలు పలికారు.

WANTED

An energetic smart and efficient person' preferably in late thirties to the sales promotion for our Khodes Liquor products in the districts of Nellore, Prakasam and Guntur.

Apply with testimonials

Terms of appointment can be assertained from our office.

M/s· ARJUN AGENCIES
17/281 Old Post Office Road
NELLORE-1.

In the Court of the
Prl District Munsiff
Rajhamundry
O. S. No. 737 of 1975

Between:
The Rajhamundry Municipality represented by the Commissioner & Spl officer
—Plaintiff

To.
Cherukuri Satyavathi, Alwarpeta, Madras-18—Defendent

Take notice that the plaintiff filed the above suit for recovery of arrears of tax due to the plaintiff and the said suit is posted to 2-2-77 at 11 a. m. to state your objections if any failing which the same will be decreed in favour of the plaintiff.

—K. BHUJANGA RAO,
Advocate for plaintiff.

అనుభవముగల
కుట్టుపనివారు
Cutter, Coat Maker,
Pant Makers,
Shirt Makers
కావలెను
సిటీ డ్రెస్ హోం,
ట్రంకురోడ్డు - నెల్లూరు.
ఫోన్: 444.

Vijaya
ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్
—తగ్గింపు ధరలు—
6 లీటర్లు రూ. 190 లు
7.5 ,, రూ. 220 లు
10 ,, రూ. 250 లు
12 ,, రూ. 275 లు
పన్నులతో సహా
Prestige
— ఆథరైజ్డ్ డీలర్లు —
విజయా స్టోర్సు
ఫోన్: 190
చిన్నబజారు - నెల్లూరు.

హోటల్ శ్యామ్
43 జి ఎన్. శెట్టి రోడ్డు-త్యాగరాయనగర్ మద్రాసు-17
(సన్ థియేటరు సమీపం)
ఇంతవరకు అన్ని ఆధునిక సౌకర్యాలతో
లాడ్జింగ్ వసతిగల మా హోటల్‌లో
15.12.76 నుండి
మాంసాహార భోజన విభాగం
ప్రారంభించాము
మా అభిమానులు యథావిధి
ప్రోత్సహించగలరని ఆశిస్తాము.
ఫోన్: 444560

## నార్లవారిమాట

(2వ పేజి కొరవ)

జీవితకాలంలోనే విమర్శ చాలంటే నన్నయ తిక్కనాదుల ప్రసక్తికే పోలేముకదా!

బుచ్చి — వి. కామయ్య

విశ్వనాథ జీవించివుండగా ఈ విమర్శకులెక్కడ నక్కివున్నారు?- అన్నది పెడవాదం, పిరికివాదం. విమర్శకు సరైన సమాధానం చెప్పలేక వ్యక్తిదానికి మళ్ళించడమే ఇది. విశ్వనాథపీఠం స్థాపించాలనే ప్రతిపాదన వచ్చింది గనుక, దాని ఔచిత్యానౌచిత్యాలను పరిశీలించడం జరుగుతుంది. ఆయన బ్రతికివున్నారా లేదా అన్నది అప్రస్తుతం. ఆయన మరణించినా, ఆయన రచనలున్నాయి; అవి ఆయన భావాలకు దర్పణాలుగా వున్నాయి. ఆ రచనలు బ్రతికివున్నంత కాలం వాటిమీద చర్చ, వాటిరావాలు చేసేవాళ్ళు జరుగుతూనే వుంటుంది.

విశ్వనాథ మరణించాడు గనుక ఆయన రాసినవి విమర్శించకూడదనే వాదననే అంగీకరిస్తే, ఆయన పీఠంమాత్రం ఎట్లా స్థాపించగలరు? కవి మరణంతో ఆయన రచనలనూ సమాధి చెయ్యాలన్నదే వారి వాదన అయితే, వారు విశ్వనాథకు చెప్పరాని ద్రోహం చేస్తున్నారనే అనాలి.

— ఒక సాహిత్యాభిమాని

---

## జనవాణి

(2వ పేజి కొరవ)

లడ్డు ధరను ఒక్కరూపాయికి తగ్గించి, సామాన్యుడికి అందుబాటయ్యేట్లు చేయవలసిందిగా సాయిబాబా భక్తసమాజ స్థాపకులు స్వామి శేషయ్యగారి దేవస్థానంవారిని, ప్రభుత్వాన్ని పదేపదే కోరారు. ఈ విషయం పరిశీలిస్తామని దేవాదాయమంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు కాకినాడ సభలో అన్నారు (76 ఆగస్టు 8 తేది 'హిందూ' పత్రిక).

ఇటీవల నేను తిరుమల యాత్ర వెళ్ళినప్పుడు క్యూలో ఐదు గంటలసేపు వేచివుండాల్సివచ్చింది. తినుబండారాలు, పుస్తకాలు వగైరాలు లైసెన్సులేకుండా అమ్మేవారు క్యూవద్ద చేస్తున్న రభస అంతా యింతాకాదు. యాత్రికులమీదనే నడిచిపోతుంటారు; చెవులు గిల్లి సున్నమేస్తూ అరుస్తుంటారు. ఆలయావరణంలో ప్రశాంతంగా దైవస్మరణ చేసుకునే భక్తులకు వీరు కల్గిస్తున్న చికాకు చెప్పనలవికాదు. వారిని ఆ విధంగా విచ్చలవిడిగా వదిలెయ్యడంకన్నా, దేవస్థానంవారు క్యూలసమీపాన షాపులు, చిన్నచిన్న హోటళ్ళు కట్టించి వేలం వేయడం బాగుంటుంది. తద్వారా టి. టి. డి. ఆదాయంకూడా పెరుగుతుంది; లైసెన్సులేని అంగళ్ళ బెడదా తప్పుతుంది.

గంటలసేపు క్యూలో నిల్చొని గర్భగుడిలో ప్రవేశిస్తే, అక్కడ నిముషమైనా ప్రశాంతంగా వుండనివ్వరు. దేవస్థానం వారి ఉద్యోగులు గట్టిగా అరుస్తూ, ఆడవాళ్ళను మగవాళ్ళను తోస్తుంటారు. ఆ వాలంటీర్లు వుండేది క్యూ సక్రమంగా వుండేట్లు చూడడానికేగానీ, యాత్రికులను అగౌరవంగా అమర్యాదకరంగా చూడ్డానికి కాదు. వాళ్ళ అరుపులమధ్య భక్తులకు అరక్షణమైనా ఏకాగ్రత కుదరదు. మర్యాదగా ప్రవర్తించే సంస్కారులను అక్కడ నియమించడం అవసరం

టి. టి. డి. బోర్డు సభ్యులు, మంత్రులు తదితర ముఖ్యులు అజ్ఞాతంగా ఆ క్యూలో నిల్చొనిచూస్తే కష్టసుఖాలు తెలిసి తెలుస్తాయి.

గూడూరు —సిహెచ్. వి. శేషయ్య

★

## మన్నారుపోలూరు టీచర్ల మొర!

సూళ్ళూరుపేట తాలూకా మన్నారుపోలూరు హైస్కూలు, ఎలిమెంటరీ స్కూళ్ళలో దాదాపు 20 మంది ఉపాధ్యాయులం పనిచేస్తున్నాము. సూళ్ళూరుపేట గ్రామపంచాయతీకి మా గ్రామంలోని మొదటి మూడువార్డులు చెందివున్నాయి. అందుచేత మన్నారుపోలూరు ఉపగ్రామమైనా, సూళ్ళూరుపేట టౌనుకి చెందిందిగా పరిగణించి, ఇంటిపన్ను విధిస్తున్నారు. అందువల్ల ఇక్కడ అద్దెలు, ధరలు టౌను స్థాయిలోవుంటున్నాయి.

సూళ్ళూరుపేట టౌనుప్రాంతపు స్కూళ్ళలో పనిచేసే టీచర్లవలెనే మాకూ వృత్తిపన్ను వేస్తున్నారు. వారికి హౌస్ రెంట్ అలవెన్సు వుంది; మాకుమాత్రం లేదు. పన్నుల విధింపులో మాత్రం మన్నారుపోలూరును టౌనుక్రింద జమకడుతున్నారు; అలవెన్సులు, సౌకర్యాల విషయంలోమాత్రం ఉపగ్రామంగా లెక్కగడుతున్నారు. ఈ విషయంలో గత ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళినా, ఫలితం శూన్యమైంది. ఇప్పుడైనా కలెక్టరుగారు మాదుస్థితిని గమనించి, మాకు న్యాయం కల్గిస్తారని ఆశిస్తున్నాము.

—సిహెచ్ శ్రీనివాసాచార్యులు

మన్నారుపోలూరు


క్రిష్టమస్ మరియు నూతన సంవత్సరములకు

★

మీరు ప్రజంటుచేయుటకు మావద్ద అనేకరకముల కేకులు వచ్చియున్నవి. మీకు కావలసిన రకములు కావలసిన సైజులలో ముందుగా బుక్ చేసుకోండి.

ప్లంకేక్, ఫ్రూట్ కేక్, ప్లెయిన్ డెకరేషన్ ఆల్‌మండ్ డెకొరేషన్, ఫ్లవర్ బ్యాస్కెట్ ఫ్రూట్ బ్యాస్కెట్, పనస, పైనాపిల్, హవుస్, పార్క్ యిలా ఎన్నోరకములు వచ్చియున్నవి.

గ్రీటింగ్ కార్డ్సు, డెకొరేషన్‌కు కావలసిన సామానులు మావద్ద లభించును.

1977 డైరీలుకూడా లభించును

★


పూర్ణా జనరల్ స్టోర్సు

సుబేదారుపేట - నెల్లూరు.



# క్రిషి డీజలు వాటర్ కూల్డు పవర్ టిల్లరు ఎ.వి.700

క్రిషి డీజలు వాటర్ కూల్డ్ పవర్ టిల్లరు ఆంధ్రా యిండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారిచే తయారుచేయబడి ఐ. యస్. ఐ. స్టాండర్డు ప్రకారం 24 గంటలు టెస్టుచేసి బాల్‌మెర్ లారీ అండ్ కంపెని లిమిటెడ్ అను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సంస్థద్వారా సప్లయిచేయుచున్నాము. వ్యవసాయ అభివృద్ధి, షెడ్యూల్డు బ్యాంకులు ఋణములను మంజూరు చేయును.



క్రిషి పవర్ టిల్లర్ చేయుపనులు:

1) 6 ఎద్దులకు సమానమయిన పనిచేయును 2) 8 గంటలలో 4 ఎకరములు దుక్కి చేయవచ్చును 3) క్రిషి పవర్ టిల్లరు సాగుచేయు భూములలో కలుపుసమస్య యుండదు. పంట 50 శాతము హెచ్చు చ్చును. దీనిని నేషనల్ ప్రొడెక్టివిటీ కౌన్సిల్ ప్రభుత్వసంస్థ ధృవపరచింది 4) ట్రాక్టరు, ఎద్దులు పనిచేయలేని బురద పొలములలో మా క్రిషి పవరు టిల్లరు అద్భుతముగా పనిచేయును 5) 4×4 పంపుతో నీరు తోడవచ్చును 6) రొంపి దుక్కికి, ఎలిదుక్కికి పనికివచ్చును 7) ట్రైలరుతో 1½/2 టన్నుల బరువును రవాణాచేయవచ్చును 8) బోదులు తీయవచ్చును 9) క్రిమి సంహారకమందులు చల్లవచ్చును 10) విత్తనములు చల్లవచ్చును 11) అంతరసాగు (నిమ్మ, మిరప, పొగాకు) చెట్లమధ్యకోసం ఇది చాలా ఉపయోగకరమైనటువంటిది 12) దీనితో ఒకేసారి దుర్నాన చాలును 13) ఎకరా ఒకటికి రూ 3 ల డీసల్ ఆయిల్ మాత్రమే ఖర్చుఅగును 14) ఎన్నియో పవర్ టిల్లరు ఏర్‌కూల్డు నదుపాయం కలిగివున్నవి అవి మనవాతావరణానికి సరిపోనందున క్రిషి పవర్‌టిల్లర్ వాటర్‌కూల్డు సదుపాయం కలిగి మన వాతావరణానికి అనుగుణంగావున్నది; ఇదియే దీని ప్రత్యేకత.

హిప్పో హల్లర్స్ (FOR TRANSPORT)

గమనిక: ఇది రవాణాకు బాగాపనికివస్తుంది. ఒకటిన్నర మొదలుకొని రెండు టన్నులవరకు ఏసరకునైనా రవాణాచేయవచ్చును. కిలోమీటరుకు 6 పైసలు డీసెలు ఆయిలు ఖర్చుఅగును. దీనికోసం స్వయంఉపాధి పథకంక్రింద (Self Employment Scheme) ఇండస్ట్రియల్ డిపార్టుమెంట్‌వారు సిఫారస్ చేసి బ్యాంకులద్వారా రుణములు ఇప్పించుచున్నారు.

గమనిక: క్రిషి పవర్ టిల్లరుతో జరిగిన సాగుపరిస్థితిని చూడడానికి పట్నం శేషారెడ్డి, మాధవరెడ్డి S/O పట్నం పేరారెడ్డి, కొరుటూరు(మైపాడువద్ద); కూకటి కోదండరామరెడ్డి, నెల్లూరును కలుసుకోవచ్చును. దీని సాగుపరచేవిధానము ఈ అడ్రసుకు రూ. 250 లు పంపిన మీపొలములో మీరు స్వయంగాచేసిచూడవచ్చును. మీరు తృప్తిపడనియెడల వాపసు యివ్వబడును. మీరు బాడుగలకిచ్చి ఎకరాకు నూరు మొదలునూట ఇరవైవరకు సంపాదించవచ్చును.

వివరములకు:—

సర్వేపల్లి నరసింహారావు

ఫారం ఎయిడ్ సర్వీసెస్

16/588, శ్రీనివాస అగ్రహారం - నెల్లూరు.


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A.P.)